

డల్లాస్: డల్లాస్/ఫోర్ట్‌వర్త్, పొరుగునున్న తెలుగు ప్రజలు 53వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రావతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అదే సమయంలో భారత ప్రభుత్వం తెలుగు భాషకు ప్రాచీన భాష హోదాను అందించినందుకు సంబరాలు చెసుకున్నారు. చిరస్మరణీయంగా నిలిచేపోయే ఈ కార్యక్రమంలో దాదాపు 150 మంది తెలుగు భాషావక్తలు పాల్గొన్నారు.

శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ ఆవుల మంజులత, జవహర్ లాల్ సాంకేతిక విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్, ఏపిపిఎస్సీ ప్రస్తుత ఛైర్మన్ వై.వెంకటరామిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ పోలీసు అకాడమీ డైరక్టర్ డా.సి.ఎన్.గోపినాథ్ రెడ్డిలు ఆ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ప్రారంభంగా డా॥శ్రీనివాస రెడ్డి అల్ల, రేఖ పుదుర్‌లు ' మా తెలుగుతల్లికి...' గీతాన్ని ఆలపించారు. ఎమ్‌విఎల్ ప్రసాద్ స్వాగతోపన్యాసం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ చరిత్రను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఆయన సభికులకు సమగ్రంగా వివరించారు. తెలుగు భాషకు పురాతన హోదాతో వచ్చిన ప్రాముఖ్యతను కూడా ఆయన వివరించారు. తెలుగు భాష గొప్పదనాన్ని తెలిపే ఒక గొప్ప పద్యాన్ని ప్రొఫెసర్ పుదుర్ జగదీశ్వరన్ ఆలపించారు.

తెలుగు భాషను ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ అని పిలవటానికి గల కారణాలను గురించి

డా.తరుణ్ కుమార్ ప్రసంగించారు. డా. రమణ జువ్వాది 'అభిజ్ఞాన శాకుంతలం' నుంచి ఒక పద్యాన్ని ఆలపించారు. తెలుగు భాష చరిత్ర, ప్రస్థానం గురించి ప్రసాద్ తోటకూర ప్రసంగించారు. ప్రవాస భారతీయుల పిల్లలు తెలుగు భాషను నేర్చుకోవాల్సిన ఆవశ్యకతను గురించి డా.గోపీనాథ్ రెడ్డి తెలిపారు. పిల్లలను పెంచటంలో ప్రవాస తెలుగు వక్తలు ఎదుర్కొనే ఇబ్బందులపై వెంకట్రామి రెడ్డి మాట్లాడారు. తెలుగు భాష గొప్పదనాన్ని గురించి ఆవుల మంజులత మాట్లాడారు. అనంత్ మల్లవరపు ' తేనెలతేటల మాటలతో... ' అనే ప్రసిద్ధి చెందిన తెలుగు గీతాన్ని ఆలపించి సభికులను ఆనందపరిచారు.

ఈ సందర్భం కోసం తయారు చేసిన ప్రత్యేక కేకుపై ' తెలుగుభాష - మధురం - అమరం - మరువం ' అన్న తెలుగు పదాలు అందరినీ ఆకట్టుకున్నాయి. రావు కల్వాల యావత్ కార్యక్రమాన్ని చిత్రీకరించారు. నార్త్ టెక్సాస్ తెలుగు సమాఖ్య (టాన్‌టెక్స్) కార్యవర్గ కమిటీ ( శ్యామల రుమాళ్ల, శ్రీధర్ కొర్సపాటి, ఎన్‌ఎమ్‌ఎస్. రెడ్డి, సురేష్ మండువ, అనంత్ మల్లవరపు, వెంకట్ ములుకుట్ల, ఉమ యలమంచి, సుభాష్ నెలకంటి, చంద్ర బండార్ తదితరులు ), పాలకమండలి ధర్మకర్తలు (శ్రీనివాస్ రెడ్డి అల్ల, సత్యన్ కళ్యాణ్‌దుర్గ్, ఆర్.కె. పండితి) ఈ కార్యక్రమంలో పాల్గొని అతిథులను సత్కరించారు. టాన్‌టెక్స్ ధర్మకర్తల మండలి ఛైర్మన్ ఆర్.కె.పండితి, అధ్యక్షురాలు శ్యామల రుమాళ్ల కార్యక్రమంలో పాల్గొనటంపై తమ హం